క్లుప్తంగా

10న మండల సమావేశం

సింహాద్రిపురం: సింహాద్రిపురం మండలానికి సంబంధించి ఈ నెల 10న మండల సర్వసభ్య సమావేశాన్ని నిర్వహిస్తున్నట్లు ఎంపీడీఓ సాల్మన్‌రాజ్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ సమావేశంలో మండలంలో నెలకొన్న సమస్యలపై చర్చిస్తామన్నారు. మండలంలోని సర్పంచులు, ఎంపీటీసీలు, జడ్పీటీసీలు, అన్ని శాఖల అధికారులు తప్పక హాజరుకావాలన్నారు. సమావేశానికి హాజరు కాకపోతే చర్యలు తీసుకుంటామన్నారు.

పూర్వవిద్యార్థుల సమ్మేళనం



సమ్మేళనంలో పాల్గొన్న పూర్వ విద్యార్థులు

పులివెందుల టౌన్: పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో 1978–83వ సంవత్సరం పూర్వ విద్యార్థులు సోమవారం అపూర్వ సమ్మేళనం కార్యక్రమం చేపట్టారు. పులివెందుల మండలంలోని మోట్నూతలపల్లె గ్రామంలో వెలసిన శ్రీకోనగవేశ్వర స్వామి ఆలయంలో సమావేశమయ్యారు. చదువుకున్న రోజుల జ్ఞాపకాలు తలుచుకుంటూ ఆటపాటలతో ఆనందంగా గడిపారు. ఆలయ అభివృద్ధి నిర్మాణాల కోసం రూ.60 వేలు విరాళంగా అందజేశారు. ఆలయ అభివృద్ధికి కృషి చేస్తున్న ఓబుల్‌రెడ్డిని ఆలయ పూజారి లక్ష్మణ్‌ను సత్కరించారు.

క్రీడల్లో ఆసక్తి పెంచుకోవాలి

వేంపల్లి/ పులివెందుల రూరల్: విద్యార్థులు చదువుతో పాటు క్రీడలపై ఆసక్తి పెంపొందించుకోవాలని కడప పిచ్చిరెడ్డి ఎడ్యుకేషనల్, వెల్ఫేర్ సొసైటీ అధ్యక్షుడు సాజీద్ హుస్సేన్ పేర్కొన్నారు. సోమవారం స్థానిక జడ్పీ బాలుర ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు పుట్‌బాల్స్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఆ సంస్థ ప్రాజెక్టు కో ఆర్డినేటర్ నజీర్ అహ్మద్, పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

– పులివెందుల మండల పరిధిలోని అచ్చవెల్లి గ్రామంలో హైస్కూల్ విద్యార్థులకు పిచ్చిరెడ్డి ఎడ్యుకేషనల్ అండ్ వెల్ఫేర్ సొసైటీ ద్వారా పుట్‌బాల్స్‌ను పంపిణీ చేశారు.

సమస్యలు పరిష్కరిస్తాం

సింహాద్రిపురం: ప్రభుత్వం సోమవారం ప్రజా సమస్యల పరిష్కార వేదిక (మీకోసం) కార్యక్రమాన్ని చేపట్టింది. ఇందులో భాగంగా 8 అర్జీలు వచ్చినట్లు తహశీల్దార్ భీమేశ్వరరావు తెలిపారు. నాలుగు అర్జీలు ల్యాండ్ డిస్ట్రిబ్యూషన్, రెండు అర్జీలు సర్వే సంబంధించినవి, రెండు అర్జీలు పట్టాదారు పాసుపుస్తకాల మ్యుటేషన్‌కు వచ్చాయని తెలిపారు. సమస్యలు పరిష్కరిస్తామన్నారు. కార్యక్రమంలో ఎంపీడీఓ సాల్మన్‌రాజ్, ఆర్‌ఐ షేక్షా, పీఆర్ ఏఈ ఉదయ్‌కుమార్ రెడ్డి, అధికారులు పాల్గొన్నారు.

లింగ నిర్ధారణ నేరం

జమ్మలమడుగు: లింగ నిర్ధారణను వైద్యులు ప్రోత్సహించవద్దని డిప్యూటీ డీఎంహెచ్ఓ శాంతికళ పేర్కొన్నారు. సోమవారం పట్టణంలోని పలు ప్రవేట్ ఆసుపత్రుల్లో తనిఖీ చేపట్టారు. ఈసందర్భంగా స్కానింగ్ కేంద్రంలో ఉన్న రికార్డులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ లింగ నిర్ధారణ చేయడం అనేది చట్ట రీత్యానేరం. దానిని ఎవ్వరూ ప్రోత్సహించవద్దు అని సూచించారు. ఇప్పటికే లింగ నిష్పత్తిలో తేడాలు ఉన్నాయని, ఆడ పిల్లల సంఖ్య తగ్గిపోతుందన్న విషయం తెలుసుకోవాలన్నారు.

ప్రవక్త మార్గం అనుసరణీయం



మాట్లాడుతున్న తెలుగు ప్రసంగీకులు అఫ్రోజ్

కమలాపురం: దైవ దూత మహమ్మద్ ప్రవక్త మార్గం ప్రతి ఒక్కరికీ అనుసరణీయం అని ముఫ్తీ అహ్మదుల్లా నిసార్ సాబ్, తెలుగు ప్రసంగీకులు జనాబ్ అఫ్రోజ్ తెలిపారు. సోమవారం స్థానిక కుమ్మర వీధిలోని మద్రసా–ఏ– షహమీరియా తాలిముల్ ఖురాన్ తృతీయ వార్షికోత్సవ వేడుకలకు వారు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రస్తుత సమాజం యువతపై ఆధారపడి ఉందన్నారు. గౌరవప్రదమై న సమాజం నిర్మించాలంటే యువతకే సాధ్యమన్నారు. అయితే తల్లిదండ్రుల బాధ్యత వీటిపై ప్రత్యేకించి ఉండాలన్నారు. తమ పిల్లల పట్ల ప్రత్యేక శ్రద్ధ కనబరిచి ప్రవక్త సూచించిన మంచి మార్గంలో యువత పయనించేలా చూడాల్సిన బాధ్యత తల్లిదండ్రులపైనే ఉందన్నారు. ప్రతి ఒక్కరు ఉన్నత జీవితం పొందేలా చిన్నారులకు చిన్నతనం నుంచే తర్ఫీదు ఇవ్వాలన్నారు. ప్రతి ఒక్కరు ప్రవక్త సూచించిన మార్గంలో నడవాలన్నారు. అంతకు ముందు మద్రసా విద్యార్థులు చేపట్టిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో షహమీరియా సంస్థ ప్రతినిధులు, ప్రభుత్వ ఖాజీ సయ్యద్ జాహిద్ హుసేన్, హసన్ బాషా, హాఫిజ్ గయాసుద్దీన్, షాహుల్ హమీద్, నూర్, స్థానిక మస్జిద్‌ల ఇమాంలు, మద్రసా విద్యార్థులు పాల్గొన్నారు.

మరపురాని మహానేత వైఎస్సార్



పులివెందుల టౌన్: వైఎస్సార్ ప్రభుత్వ ఆసుపత్రి వద్ద ఉన్న వైఎస్సార్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పిస్తున్న వైఎస్సార్‌సీపీ నాయకులు

పులివెందుల టౌన్: మరపురాని మహానేత వైఎస్ఆర్ 75వ జయంతి వేడుకలను పులివెందులలో ఘనంగా నిర్వహించారు. పట్టణంలోని వైఎస్సార్ సర్కిల్‌లో మున్సిపల్ ఇన్‌ఛార్జ్ వైఎస్ మనోహర్‌రెడ్డి, ఛైర్మెన్ వరప్రసాద్, మార్కెట్‌యార్డు మాజీ ఛైర్మెన్ చిన్నప్ప, సివిల్‌సప్లై రాష్ట్ర డైరెక్టర్ హాల్ గంగాధరరెడ్డిలతో పాటు నాయకులు, కార్యకర్తలు వైఎస్సార్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం కేక్‌ను కట్ చేసి అందరికి పంచిపెట్టారు.

– పట్టణంలోని కడప రోడ్డులోని మెడికల్ కళాశాల ఆవరణంలో ఉన్న వైఎస్సార్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. రోగులకు పండ్లు, బ్రెడ్లు పంపిణీ చేశారు. అలాగే శిల్పారామం ముఖ ద్వారంలో ఉన్న వైఎస్సార్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కేక్ కట్‌చేశారు.

– మార్కెట్‌యార్డులో ఉన్న వైఎస్సార్ విగ్రహానికి, బస్టాండు సర్కిల్‌లో, రింగురోడ్డు సర్కిళ్లలో ఉన్న వైఎస్సార్ విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు.

– స్థానిక బీఎస్ఎన్ఎల్ కార్యాలయం వద్ద ఉన్న జగనన్న మహిళామార్టు వద్ద నూరుబాష కార్పొరేషన్ ఛైర్మన్ ఓతూరు రసూల్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వైఎస్సార్ జయంతి వేడుకల్లో వైఎస్సార్ చిత్రపటానికి మున్సిపల్ ఛైర్మెన్ వరప్రసాద్, వైస్ ఛైర్మెన్ హాఫీజ్, మాజీ మార్కెట్‌యార్డు ఛైర్మెన్ చిన్నప్పలు పూలమాల వేసి కేక్‌ను కట్ చేశారు.

– ఈ కార్యక్రమంలో జేసీఎస్ ఇన్చార్జ్‌లు చంద్రమౌళి, పార్నపల్లి కిషోర్, కౌన్సిలర్లు, సచివాలయ కన్వీనర్ మోటా రాజశేఖర్, రమేష్, నాగరాజు, బాషా, సునీల్, ఎస్టీ సెల్ జిల్లా యువజన నాయకులు రాజేష్, అంకాలమ్మ దేవస్థాన ఛైర్మెన్ నాగేంద్ర ప్రసాద్, మైనార్టీ నాయకులు నూరుల్లా, మాపీరా, అన్వర్, నాయకులు పూజారి నవీన్, శ్రీరాములు, రత్నం, అంజనప్ప, కార్యకర్తలు పాల్గొన్నారు.

పులివెందుల: లింగాల మండలం ఇప్పట్ల గ్రామ సమీపంలోని లీలావతి చారిటబుల్ ట్రస్ట్ వృద్ధాశ్రమంలో వైఎస్ఆర్ జయంతి సందర్భంగా వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ ఛైర్మెన్ గోటూరు చిన్నప్ప ఆధ్వర్యంలో సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా తొండూరు మండల వైఎస్సార్‌సీపీ నాయకులు వైఎస్ మదన్‌మోహన్‌రెడ్డి పాల్గొన్నారు. అనంతరం వైఎస్సార్ చిత్రపటానికి వారు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించి కేక్ కట్ చేసి వృద్ధులకు పంచిపెట్టారు. అనంతరం వృద్ధులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించి, పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కన్వీనర్ హాల్ గంగాధరరెడ్డి, దూదేకుల రాష్ట్ర మాజీ ఛైర్మెన్ రసూల్, కౌన్సిలర్ కోడి రమణ, కో ఆప్షన్ చంద్రమౌళి, పద్మనాభరెడ్డి, కుళ్లాయప్ప, ముస్లిం మైనార్టీ నాయకులు నూరుల్లా, మస్తాన్‌వలి, షమీవుల్లా, రఫీ, అర్షద్, ఫకృద్దీన్, నాయకులు పవన్, మోహన్, ప్రదీప్, లీలావతి చారిటబుల్ ట్రస్ట్ వృద్ధులు పాల్గొన్నారు.

తొండూరు: మండలంలోని ఇనగలూరు బస్టాప్‌లో ఉన్న వైఎస్సార్ విగ్రహం వద్ద ఘనంగా వైఎస్సార్ జయంతి వేడుకలను నిర్వహించారు. సోమవారం స్థానిక వైఎస్సార్‌సీపీ నాయకులు వైఎస్సార్ విగ్రహానికి క్షీరాభిషేకం నిర్వహించి కేక్ కట్ చేశారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు రవీంద్రారెడ్డి, మండల పరిశీలకుడు బండి రామమునిరెడ్డి, తాలూకా కార్యదర్శి దశరథరామిరెడ్డి, సర్పంచు గంగయ్య, నాయకులు విష్ణువర్ధన్‌రెడ్డి, జేసీఎస్ కన్వీనర్ రజనీకాంత్‌రెడ్డి, మండల రైతు సంఘం నాయకులు వెంకటరామిరెడ్డి, జడ్పీటీసీ శివశంకర్ రెడ్డి, నాయకులు రామాంజులరెడ్డి, రవీంద్రారెడ్డి, బాల ఎరికల రెడ్డి, కృష్ణారెడ్డి, మధుసూదన్‌రెడ్డి, బంగారు మునెయ్య, శివశంకర్ రెడ్డి, చిన్న గంగిరెడ్డి పాల్గొన్నారు.

సింహాద్రిపురంలో...

సింహాద్రిపురం: సింహాద్రిపురం మండల కేంద్రంలో వైఎస్ జయంతి వేడుకలను సోమవారం ఘనంగా నిర్వహించారు. బస్టాండు సమీపంలో, గురిజాల క్రాస్‌లో, వైఎస్సార్ మెమోరియల్ పార్కులో, కుమ్మరాంపల్లి కాలనీలలోని వైఎస్సార్ విగ్రహాలకు మండల వైఎస్సార్‌సీపీ నాయకులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. బస్టాండు ఆవరణలో మండల నాయకులు, కార్యకర్తలు భారీ కేక్‌ను కత్తిరించి పంచిపెట్టారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షులు శ్రీకాంత్‌రెడ్డి, వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ ఛైర్మెన్ వెన్నపూస రామమోహన్ రెడ్డి, రాజగోపాల్ రెడ్డి, శివచంద్రా రెడ్డి, కిశోర్ రెడ్డి, అరవిందనాథ రెడ్డి, ఎంపీటీసీ జాఫర్, వెలుగోటి చంద్రశేఖర్ రెడ్డి, బాబురెడ్డి, హైటెక్ రవి, శేఖర్‌రెడ్డి, కృపాకర్ రెడ్డి, మనోహర్ రెడ్డి, భాస్కర్ రెడ్డి, మధు, జయచంద్రా రెడ్డి, ద్వారకనాథ రెడ్డి, బషీర్, వంశీధర్ రెడ్డి, శివారెడ్డి, ప్రవీణ్‌కుమార్ రెడ్డి, నారాయణ రెడ్డి, జగదీశ్వర్ రెడ్డి, మహేశ్వర్ రెడ్డి, సుభాష్ చంద్రబోస్ రెడ్డి, సోమల చెన్నకేశవ రెడ్డి, ప్రతాప్ రెడ్డి, హజీవలి, గణేష్ రెడ్డి పాల్గొన్నారు.

వేముల: వేములలో వైఎస్ జయంతి వేడుకలు సోమవారం ఘనంగా జరిగాయి. వైఎస్సార్‌సీపీ మండల ఇన్‌చార్జ్ నాగెళ్ల సాంబశివారెడ్డి, కన్వీనర్ నాగెళ్ల సత్యప్రభావతమ్మ, జడ్పీటీసీ వెంకటబయపురెడ్డిల ఆధ్వర్యంలో నాయకులు, కార్యకర్తలు స్థానిక బస్టాండు వద్ద వైఎస్సార్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించి కేక్ కట్ చేశారు. అలాగే పెండ్లూరు గ్రామంలో సొసైటీ అధ్యక్షులు పేరం గంగిరెడ్డి తదితరులు వైఎస్సార్ విగ్రహానికి నివాళులర్పించారు. బాగలేరు, కొండ్రెడ్డిపల్లె, ఎద్దులయేని గ్రామాల్లో వైఎస్సార్ విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించి జయంతి వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ నాయకులు వెంకటనారాయణ, మండల ఉపాధ్యక్షులు నరసింహారెడ్డి, హర్షవర్ధన్‌రెడ్డి, మహేశ్వరరెడ్డి, రాఘవరెడ్డి, రామసుబ్బారెడ్డి, చలపతి, వెంకటశివారెడ్డి, శివశంకర్‌రెడ్డి, వెంకటరామిరెడ్డి, బాబు, డీసీసీ ఉపాధ్యక్షులు ఆంజనేయులు, పుల్లారెడ్డి, గంగిరెడ్డి, మదార్‌వలి, మునీర్, నారాయణస్వామి, నాగభూషణం, రెడ్డయ్య, సూర్యుడు, డిష్ గోపాల్, మల్‌రెడ్డి, రమాచంద్రారెడ్డి, సర్పంచులు శ్రీనివాసులు, అర్జున్, గంగులయ్య, గంగాధర, గంగరాజు, జర్మియా, రాజన్న పాల్గొన్నారు.

లింగాల: లింగాల మండలంలో వైఎస్ రాజశేఖర్ రెడ్డి జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. మండలంలోని లింగాల, పెద్దకుడాల, అంబకపల్లె, మురారిచింతల గ్రామాల్లోని వైఎస్సార్ విగ్రహాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో పెద్దకుడాల ఎంపీటీసీ గోవిందమ్మ, కృష్ణారెడ్డి, అనిల్‌కుమార్‌రెడ్డి, లింగాల మండల కేంద్రంలో కడప పార్లమెంటరీ కన్వీనర్ పివి సుబ్బారెడ్డి, పాల్గొన్నారు.

కమలాపురం: ప్రజల గుండెల్లో గూడు కట్టుకున్న మహానేత వైఎస్ రాజశేఖర్ రెడ్డి అని మాజీ ఎమ్మెల్యే రవీంద్రనాథ్ రెడ్డి తెలిపారు. సోమవారం మహానేత వైఎస్సార్ 75వ జయంతిని పురస్కరించుకుని వైఎస్సార్ సీపీ కార్యాలయం వద్ద ఉన్న వైఎస్సార్ విగ్రహానికి పూల మాల వేసి నివాళులర్పించారు. అంతకు ముందు వైఎస్సార్ సీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి పీవీ క్రిష్టారెడ్డి ఆధ్వర్యంలో స్థానిక అనాథ బాలుర ఛాత్రాలయంలో వైఎస్సార్ చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కేక్ కట్ చేసి విద్యార్థులకు పంచి పెట్టారు. అలాగే ఛాత్రాలయ విద్యార్థులకు అన్నదానం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే రవీంద్రనాథ్ రెడ్డి మాట్లాడుతూ వైఎస్ రాజశేఖర్ రెడ్డి పేదల, రైతుల పక్షపాతిగా అనేక సంక్షేమ పథకాలు అందించి రైతు బాంధవుడు అనిపించుకున్నారన్నారు. ఆయన తనయుడు వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి సైతం సీఎంగా ఐదేళ్లు అనేక సంక్షేమ పథకాలు ప్రవేశ పెట్టి ప్రజలను ఆదుకున్నారన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఉత్తమారెడ్డి, రాజుపాళెం సుబ్బారెడ్డి, గంగాధర్ రెడ్డి, శ్రీనివాసరెడ్డి, ఇస్మాయిల్, మోహన్ రెడ్డి, కొండారెడ్డి, లక్ష్మీ నారాయణ రెడ్డి, చెన్నకేశవరెడ్డి, రాజారెడ్డి, జావీద్, మోనార్క్, గండి భాస్కర్, రమణారెడ్డి, మస్తానయ్య, మద్రి సుబ్బన్న, జెట్టి నగేష్ తదితరులు పాల్గొన్నారు.

– సంబటూరులోని పార్కులో మహానేత వైఎస్సార్ విగ్రహానికి హార్టికల్చర్ మాజీ సలహాదారుడు సంబటూరు ప్రసాద్‌రెడ్డి పూలమాల వేసి నివాళులర్పించారు.

వీరపునాయునిపల్లెలో..

వీరపునాయునిపల్లె: మండల కేంద్రంలోని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో సోమవారం మండల కన్వీనర్ రఘునాథరెడ్డి ఆధ్వర్యంలో వైఎస్ జయంతి ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకల్లో కమలాపురం మాజీ ఎమ్మెల్యే పి.రవీంద్రనాథ్‌రెడ్డి పాల్గొన్నారు. ముందుగా మూడు రోడ్ల కూడలిలోని వైఎస్సార్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. అనంతరం పార్టీ కార్యాలయంలో కేక్ కట్ చేసి నాయకులకు, కార్యకర్తలకు, వైఎస్ఆర్ అభిమానులకు పంచిపెట్టారు.

పెండ్లిమర్రిలో...

పెండ్లిమర్రి: పెండ్లిమర్రిలో వైఎస్ జయంతి వేడుకలు వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ చంద్రారెడ్డి, జెడ్పీ వైస్ ఛైర్మన్ బాలయ్యల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. వైఎస్ఆర్ విగ్రహానికి పాలాభిషేకం చేసి నివాళి అర్పించి, కేక్ కట్ చేశారు. మాజీ మండల ఉపాధ్యక్షుడు రమణారెడ్డి, ఎంపీటీసీ నాగమల్లారెడ్డి, వైఎస్సార్‌సీపీ నాయకులు రఘునాథ్‌రెడ్డి, అమర్‌నాథ్‌రెడ్డి, చావలి శివ, సర్పంచ్ నాగమల్లారెడ్డి, రాజారెడ్డి, లక్ష్మిరెడ్డి, సుబ్బారెడ్డి, సిద్దారెడ్డి, సంతోష్ రెడ్డి, ధనుంజయ రెడ్డి పాల్గొన్నారు.

చింతకొమ్మదిన్నెలో...

చింతకొమ్మదిన్నె : వైఎస్ఆర్ జయంతి వేడుకలను సోమవారం మండల కన్వీనర్ గూడ ప్రభాకర్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు. వైఎస్సార్ విగ్రహానికి పూలమాలలు వేసి కేక్ కట్ చేసి కార్యకర్తలకు, అభిమానులకు పంచిపెట్టారు. బృంద వృద్ధాశ్రమంలో వృద్ధులకు అన్నదానం చేశారు. కో కన్వీనర్ కళా యాదవ్, ఉప మండల అధ్యక్షుడు, మాజీ కన్వీనర్ గుత్తిరెడ్డి శ్రీనివాసరెడ్డి, కార్పొరేటర్లు చంద్రహాస్ రెడ్డి, నాగిరెడ్డి ప్రసాద్ రెడ్డి, సర్పంచులు వర్దిరెడ్డి సురేంద్రారెడ్డి, నాగమణి, నాయకులు బుసిరెడ్డి నీలకంఠ రెడ్డి, లక్కిరెడ్డి రమణారెడ్డి పాల్గొన్నారు.

చెన్నూరులో...

చెన్నూరు : చెన్నూరు పాత బస్టాండ్ వద్దగల వైఎస్సార్ సీపీ కార్యాలయంలో వైఎస్సార్‌సీపీ విద్యార్థి విభాగం జిల్లా ప్రధాన కార్యదర్శి గుమ్మళ్ల సాయి కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో వైఎస్ విగ్రహానికి పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం కేక్ కట్ చేసి పంచిపెట్టారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ సీనియర్ నాయకులు గుమ్మళ్ల శివారెడ్డి(లారీ శివ), గుమ్మళ్ల మధుసూదన్ రెడ్డి, మైనార్టీ నాయకులు వారిష్, నిత్య పూజ, టిఎస్ మహేశ్వర్ రెడ్డి పాల్గొన్నారు.

– చెన్నూరు కొత్త రోడ్డులో వైఎస్సార్ సీపీ సీనియర్ నాయకుడు, కడప మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ పెదబల్లి గణేష్ రెడ్డి ఆధ్వర్యంలో వైఎస్సార్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. పెదబల్లె ప్రదీప్ కుమార్‌రెడ్డి, మాజీ నీటి సంఘం డైరెక్టర్ లక్ష్మిరెడ్డి, చంద్రారెడ్డి, రమేష్, ప్రసాద్, కిట్టు, వెంకటసుబ్బయ్యతో కలిసి కేక్ కట్ చేశారు.

– చెన్నూరు పాత వైఎస్సార్ సీపీ కార్యాలయం వద్ద వైఎస్సార్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. మండల కన్వీనర్ జీఎస్ భాస్కర్ రెడ్డి, ఎంపీపీ చీర్ల సురేష్ యాదవ్, నాయకులు ఎర్రసాని మోహన్ రెడ్డి, సర్పంచ్ కళ్యాణ్, సిద్ధవటం హరి, మైనార్టీ నాయకులు మునీర్ అహ్మద్, అన్వర్ బాష, బాషా మియ, అష్రఫ్ బాష, బీసీ నాయకులు అల్లి శ్రీరామ్మూర్తి పాల్గొన్నారు.



పులివెందుల: వైఎస్సార్ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న వైఎస్ మధురెడ్డి, చిన్నప్ప, తదితరులు



వీరపునాయునిపల్లె: పార్టీ కార్యాలయంలో కేక్ కట్‌చేస్తున్న మాజీ ఎమ్మెల్యే రవీంద్రనాథ్‌రెడ్డి



కమలాపురం: ఛాత్రాలయంలో విద్యార్థులకు అన్నదానం చేస్తున్న క్రిష్టారెడ్డి, ఇతర నాయకులు



సింహాద్రిపురం: జోహార్ వైఎస్సార్ అంటున్న వైఎస్సార్ సీపీ నాయకులు, కార్యకర్తలు, తదితరులు



లింగాల: వైఎస్సార్ జయంతి వేడుకల్లో పాల్గొన్న నాయకులు, కార్యకర్తలు



పెండ్లిమర్రి: వైఎస్ఆర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళి అర్పిస్తున్న జెడ్పీ వైస్ ఛైర్మన్ బాలయ్య



తొండూరు: వైఎస్సార్ జయంతి సందర్భంగా కేక్ కట్ చేస్తున్న వైఎస్సార్సీపీ నాయకులు, తదితరులు



వేముల: వైఎస్సార్ చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న మండల ఇన్‌ఛార్జ్, కన్వీనర్, జడ్పీటీసీలు, తదితరులు



చింతకొమ్మదిన్నె : వైఎస్సార్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న వైఎస్సార్‌సీపీ నేతలు



వేంపల్లె: రోగులకు పండ్లు పంపిణీ చేస్తున్న జడ్పీటీసీ రవికుమార్‌రెడ్డి



ఎర్రగుంట్ల: మున్సిపల్ కార్యాలయ ఆవరణంలో వైఎస్సార్ విగ్రహం వద్ద ఘనంగా నివాలర్పిస్తున్న వైఎస్సార్‌సీపీ నాయకులు



చెన్నూరు: వైఎస్సార్ విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న వైఎస్సార్ సీపీ నాయకులు



వేంపల్లె: వైఎస్సార్ విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న వైఎస్ఆర్ సీపీ నాయకులు



పులివెందుల రూరల్: విద్యార్థులతో కలిసి వైఎస్సార్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న గ్రామస్తులు

వేంపల్లెలో..

వేంపల్లె: మరపురాని మహానేత డా.వైఎస్ రాజశేఖరరెడ్డి అని వేంపల్లె వైఎస్సార్‌సీపీ నేతలు జడ్పీటీసీ రవికుమార్‌రెడ్డి, కన్వీనర్ చంద్ర ఓబుల్‌రెడ్డి, సర్పంచ్ శ్రీనివాసులు, ఎంపీపీ లక్ష్మిగాయత్రి కొనియాడారు. వైఎస్సార్ జయంతి సందర్భంగా సోమవారం పట్టణంలోని వైఎస్సార్ మెమోరియల్ పార్కు, నాలుగురోడ్ల కూడలి, రాయచోటి బైపాస్ రోడ్డు ప్రాంతాల్లోని వైఎస్సార్ విగ్రహాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.

– రామిరెడ్డిపల్లెలో ఎంపీటీసీ చంద్ర ఓబుల్‌రెడ్డి, సర్పంచ్ రామప్రసాద్‌రెడ్డిల ఆధ్వర్యంలో వైఎస్సార్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ షబ్బీర్, మైనార్టీ కన్వీనర్ మునీర్, రుద్రభాస్కర్‌రెడ్డి, చంద్రశేఖర్‌రెడ్డి, కుమ్రాకుల వెంకటేశ్, కటిక చంద్ర, హబీబుల్లా, నిసార్, జయరాములు, ప్రదీప్‌రెడ్డి, నరసింహగౌడ్, మునేష్, నల్లగారి గంగిరెడ్డి, ఎల్లారెడ్డి పాల్గొన్నారు.

సేవా కార్యక్రమాలు..

– వైఎస్సార్ జయంతి సందర్భంగా వైఎస్సార్‌సీపీ నాయకులు పలు సేవా కార్యక్రమాలు చేపట్టారు. అలాగే అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. స్థానిక ప్రభుత్వ ఆసుపత్రిలో దేవస్థానం మాజీ ఛైర్మెన్ కురాకుల వెంకటేశ్ ఆధ్వర్యంలో రోగులకు బ్రెడ్లు, పండ్లు పంపిణీ చేశారు. ఇడుపులపాయ గ్రామంలో, మదర్‌థెరిస్సా అనాథ వృద్ధాశ్రమంలో అన్నదానం చేశారు.



కొండాపురం: వైఎస్సార్ జయంతి సందర్భంగా కేక్ కట్ చేస్తున్న కార్యకర్తలు



ముద్దనూరు: ఆసుపత్రిలో బ్రెడ్లు, పండ్లు పంపిణీ చేస్తున్న పార్టీ నాయకులు



మైలవరం: వైఎస్ జయంతి సందర్భంగా కేక్ కట్ చేస్తున్న మండల నాయకులు



ఆర్టీపీపీలో వైఎస్సార్ జయంతి వేడుకలు నిర్వహిస్తున్న అభిమానులు

వైఎస్ఆర్‌కు ఘన నివాళి

పులివెందుల రూరల్: వైఎస్ జయంతి వేడుకలను పులివెందుల మండల పరిధిలోని గ్రామీణ ప్రాంతాల్లో రైతులు, మహిళలు సైతం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నల్లపురెడ్డిపల్లె గ్రామంలోని తోటలలో మహిళారైతులు, కూలీలు వైఎస్సార్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. జోహార్ వైఎస్సార్ అంటూ నినాదాలు చేశారు. అలాగే పచ్చి మిరపకాయలతో వైఎస్ అని రాసి తమ అభిమానాన్ని చాటుకున్నారు. అలాగే జిల్లా పరిషత్ పాఠశాల, ఎర్రబల్లె ప్రాథమిక వ్యవసాయ కార్యాలయంలో విద్యార్థులతో కలిసి గ్రామస్తులు వైఎస్సార్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు.

అనంతరం కేక్ కట్ చేశారు. అలాగే సుంకులమ్మ పేటలో వైఎస్సార్ విగ్రహానికి నాయకులు ఉమేష్ రెడ్డి, డిష్ వెంకటరెడ్డి, నాగభూషణం ఆచారితో పాటు గ్రామస్తులు, గ్రామ పెద్దలు పూలమాలలు వేసి నివాళులర్పించారు.

ప్రజల హృదయాల్లో చెరగని ముద్ర

జమ్మలమడుగు: జనరంజక పాలన అందజేసి ప్రజల హృదయాల్లో చిరస్థాయిగా నిలిచిపోయిన మహా నేత వైఎస్ఆర్ అని మాజీ ఎమ్మెల్యే డాక్టర్ మూలె సుధీర్‌రెడ్డి పేర్కొన్నారు. సోమవారం వైఎస్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా టీటీడీ కల్యాణ మండపం సమీపంలో ఉన్న వైఎస్ విగ్రహానికి పూల మాల వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో పోరెడ్డి మహేశ్వరరెడ్డి, మార్బల్ శ్రీనివాసులు, మంగదొడ్డి సింగరయ్య, పోచిరెడ్డి, మల్కిరెడ్డి హనుమంతరెడ్డి, రమణా రెడ్డి, గోపి రెడ్డి కొండారెడ్డి, వినయ్ కుమార్ రెడ్డి, వేణు, కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

ఎర్రగుంట్ల : వైఎస్ జయంతి వేడుకలు సోమవారం ఎర్రగుంట్ల పట్టణంలోని మున్సిపల్ కార్యాలయం ఆవరణంలో మున్సిపల్ చైర్మన్ హర్షవర్ధన్‌రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా జరిగాయి. మున్సిపల్ కార్యాలయం ఆవరణలో ఉన్న వైఎస్సార్ విగ్రహానికి పులమాలలు వేసి నివాళి అర్పించారు. అనంతరం స్వీట్లు పంపిణీ చేశారు. నాల్గు రోడ్ల కూడలిలోని వైఎస్సార్ విగ్రహం వద్ద నివాళి అర్పించారు. మున్సిపల్ చైర్మన్ ఎం. హర్షవర్ధన్‌రెడ్డి, జెడ్పీటీసీ సభ్యులు తమ్మిశెట్టి బాలయ్య, మున్సిపల్ కౌన్సిలర్, కో–ఆప్షన్ సభ్యులు పాల్గొన్నారు.

ఆర్టీపీపీలో ..

వైఎస్సార్ జయంతి సందర్భంగా వైఎస్సార్ విద్యుత్ ఎంప్లాయిస్ యూనియన్ ఆధ్వర్యంలో వేడుకలను ఘనంగా నిర్వహించారు.

– డాక్టరు ఎంవీఆర్ ఆర్టీపీపీలో వైఎస్ జయంతి వేడుకలు సోమవారం సాయంత్రం పౌంటేన్ వద్ద వైఎస్సార్‌సీపీ అభిమానులు, కార్యకర్తలు ఘనంగా నిర్వహించారు. ఆర్టీపీపీలోని పలు యూనియన్ నాయకులతో పాటు అభిమానులు పాల్గొన్నారు.

మైలవరంలో...

మైలవరం: మైలవరం మండలంలో వైఎస్ జయంతి ఘనంగా నిర్వహించారు. మైలవరం మండలంలోని ధన్నవాడ గ్రామంలో మండల నాయకులు వైఎస్ విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. కార్యక్రమంలో మండల కన్వీనర్ ధన్నవాడ మహేశ్వరరెడ్డి, రామాంజనేయ యాదవ్, శివరామిరెడ్డి, నవీన్‌రెడ్డి, చాంద్‌బాషా, పుష్పరాజు, శివారెడ్డి, వెంకటరెడ్డి, శంకర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ముద్దనూరులో...

ముద్దనూరు: స్థానిక వైఎస్సార్‌సీపీ కార్యాలయంలో వైఎస్సార్ చిత్ర పటానికి పాలాభిషేకం చేశారు. అనంతరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో రోగులకు బ్రెడ్లు, పండ్లు, పాలు పంపిణీ చేశారు. స్థానిక ఎస్సీ బాలుర వసతిగృహంలోని విద్యార్థులకు చింతా ప్రదీప్‌రెడ్డి, నవీన్‌రెడ్డి, ఈశ్వరమ్మల సహకారంతో దుప్పట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల కన్వీనర్ శ్రీధర్‌రెడ్డి, పార్టీ నాయకులు డా.నవజ్యోత్ రెడ్డి, అగుడూరు రమేష్, తిరుమల రెడ్డి, నాగమనాయుడు, విష్ణువర్ధన్ రెడ్డి, హేమంత్, అంజి, చిన్న, గోపాలకృష్ణ, పుల్లయ్య, నాగరాజు, వెంకట్, శ్రీనివాసులు, రమణ పాల్గొన్నారు.

కొండాపురంలో...

కొండాపురం: మండల కేంద్రంలోని పాత ఆర్టీసీ బస్టాండ్ సమీపంలో ఉన్న వైఎస్సార్ విగ్రహానికి పూల మాల వేసి ఘనంగా నివాళి అర్పించారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్‌సీపీ నాయకులు, కార్యకర్తలు కొండు వాసుదేవారెడ్డి, పెద్దిరెడ్డి, శేఖర్, నాగేష్, లక్ష్మికాంత్ రెడ్డి, సుదర్శన్ రెడ్డి, సోముశేఖర్ రెడ్డి, ఓబులేసు, బాబుల్ రెడ్డి, సూర్య నారాయణ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.